# సత్యము

## (Truth)

**పాఠ్యోద్దేశం** : మానవాళి ప్రశ్నల కోసం యేసుక్రీస్తు సత్యాన్ని అనుగ్రహిస్తారని చూపించుట.

## ఉపోద్ఘాతము

"నేనే మార్గమును, సత్యమును, జీవమును నా ద్వారానే తప్ప యెవడును తండ్రి యొద్దకు రాడు" అని యేసు తన శిష్యుడైన తోమాతో చెప్పినప్పుడు, ఈ లోకంలో నుండి తాను వెడలిపోవుట కోసం తన శిష్యులను సిద్ధంచేస్తున్నారని అర్థ మౌతుంది (యోహాను 14:6). మానవులకు శ్రమలు ఎందుకొస్తున్నాయో తెలుసు కోవాలని ఆరాటం చెందుతున్న ఒక హిందూదేశపు యువకునికి సహాయం చేయుటకు శక్తివంతమైన ఈ ప్రకటన రమారమి ఐదువందల ఏండ్లు ఆలస్యంగా వెలువడింది. హిందూ దేశంలోని యువరాజైన గౌతముడు, మానవ శ్రమలకు పరిష్కార మార్గం కనుగొనాలని ఎంతో మంది గురువులను ఆరేండ్ల కాలం ఆశ్రయించాడని పారంపర్యం వల్ల మనకు తెలుస్తుంది. సంతృప్తికరమైన సమాధానం వారు ఇవ్వలేకపోయినందున నిష్ఫాగరిష్టమైన సన్యాస జీవితాన్ని అతడు ఆరంభించాడు. ఈ సన్యాస జీవితంలో అతని ప్రాణాలు దాదాపుగా హరింపబడ్డాయి. అయినప్పటికీ, మానవ శ్రమలకు అతనికి జవాబు లభ్యం కాలేదు. మహా ధ్యానంలో నిమగ్నం కావడానికి అతని తదుపరి ప్రయత్నం అతణ్ణి నడిపించింది. భోది వృక్షం క్రింద కూర్చొని తపస్సు చేస్తున్న అతడు ఒక రోజున నాలుగు ఆర్య సూత్రాలను ప్రతిపాదించాడు. బౌద్ధ మతం ఆరంభంలో ఈ నాలుగు ఆర్య సూత్రాలు బౌద్ధ బోధలన్నింటికీ ఆధారమయ్యాయి. గౌతముడు లేక యువరాజైన సిద్ధార్థుడే బుద్ధుడు. ఈ క్రిందివి బౌద్ధుల ఆర్య సూత్రాలు.

1. జీవితమంతా దుఃఖమయం
2. కోరికలే దుఃఖానికి కారణం
3. కోరికలను పరిత్యజించుటే దుఃఖనివారణకు మార్గం
4. అష్టాంగపథమును అనుసరించుట ద్వారా దుఃఖ నివారణ పొందవచ్చును.

ఒక చెట్టు క్రింద కూర్చున్న ఈ మనుష్యుడు జీవితమంతా దుఃఖమయం అనే నిర్ణయానికి వచ్చాడు. కాబట్టి, నిర్వాణం పొందటానికి మానవులంతా అష్టాంగపథాన్ని అనుసరించాలని ఆలోచన చేయసాగాడు. నిర్వాణం అంటే మంటను ఆర్పివేయటం, చీదివేయటం (లేక) లేకుండాపోవటం. గౌతముడు పునర్జన్మను నమ్మేవాడు. అయిన ప్పటికీ, మరణం తరువాత జీవితం ఉండదనేది అతని సిద్ధాంతం. ఎందుకంటే, శాశ్వతమైన ఆత్మను అతడు నమ్మలేదు. ఒక వ్యక్తి నిర్వాణం చెందితే మరణంలోఅతని జీవితం చీదివేయబడుతుంది లేక లేకుండా పోతుందనీ, మరలా మరో జన్మ ఎత్తడని అతడు నమ్మాడు. జీవితమనేదే లేకపోతే శ్రమలే ఉండవు అనేది మానవ శ్రమలు అనే సమస్యకు అతడిచ్చిన అత్యంతశ్రేష్ఠమైన జవాబు.

ధ్యానం ద్వారా ఒక యౌవనస్థుడు తనకు కావలసిన సమాధానములను సాధించె నని భావించినందున, నేటికినీ లక్షలకొలది బౌద్ధులు నిర్వాణము లేక శూన్య వాదాన్ని ఇంకా వెదుకుతూనే ఉన్నారు. క్రైస్తవులు యేసు అనుగ్రహించిన వాక్యం ద్వారా ఆయన యొద్దకు వెళ్లి సత్యాన్ని, మార్గాన్ని, జీవాన్ని కనుగొనగలరు. తన యొక్క ప్రశ్నల కోసం గౌతముడు సత్యానికి మూలాధారాన్ని పొందలేకపోయాడు. సత్యం కోసం అతడు సాగించిన అతని అన్వేషణలో అతని వైఫల్యం, క్రైస్తవుని జీవితం మీద సత్యం యొక్క ప్రభావాన్ని అభినందించటానికి సహాయం చేయగలదు. "మంచి ముత్యము" కోసం అన్వేషిస్తున్న దూరస్థుడైన పాపి మీద కూడా యేసుక్రీస్తు అను గ్రహించు సత్యం ప్రభావం చూపుతుంది (మత్తయి 13:45,46).

ఈ పాఠంలో యేసును రబ్బీ (బోధకుడు)గా గుర్తింప గోరుతున్నాము. అయిన ప్పటికీ, క్రీస్తునందున్న వారి యొక్కయు, లోకంలో వుండి సమాధానముల కోసం ఎదురుచూస్తున్న వారి యొక్కయు, మానసిక వాతావరణం మీద సత్యం యొక్క గొప్పదైన ప్రభావాన్ని చూపించటం మన యొక్క ముఖ్యప్రయత్న మౌతుంది.

## పాఠము

మానవుల్ని తన కుమారులుగా తీర్చిదిద్దటానికి మన తండ్రియైన దేవుడు మానవ శ్రమలను వినియోగించుకోగలడని యౌవనస్థుడైన ఈ రాజకుమారునికి యేసు చెప్పెడి వారే (హెబ్రీ. 12:5,6). గౌతముడు మరియు మనమందరము అడుగవలసిన నిజమైన ప్రశ్న ఏదంటే, "మన జీవితానికి సంబంధించి అత్యంత ప్రాముఖ్యమైనదేమిటి?" మన జీవితంలో అత్యంత ప్రాముఖ్యమైన భాగానికి సంబంధించిన సత్యం కోసం మనం యేసును అడిగితే మన ఆత్మల క్షేమమే అత్యంత ప్రాముఖ్యమైన విషయమని ఆయన మనకు చెబుతారు. ఇది వాస్తవమే. ఎందుకంటే, మనం దేవుని కుమారులుగ ఉండటానికే సృష్టింపబడితిమి, అంతేకాదు మనం ఇప్పుడు ఎచట ఉండినా ఆ సత్యాన్ని చేరటానికి ఆయనే మార్గమని కూడా ఆయన మనకు చెబుతారు. అలాగే, మనం ఆ మార్గాన్ని వెంబడించి సత్యాన్ని చేరుకొన్నప్పుడు మనం పొందేది ఆయన యొక్క జీవమునే అని కూడా ఆయన మనకు చెబుతారు. యేసు అనుగ్రహించు సత్యాన్ని మనం ఎరిగినప్పుడు, మానవ శ్రమలు మరియు ఇతరమైన శ్రమానుభవాలు ప్రతి కూలత నుండి అనుకూలతలోకి తరలిపోగలవు.

పరిసయ్యులు మరియు హేరోదీయులు దురుద్దేశాలతో యేసును ప్రశ్నిస్తూ ఉండేవారు. అయినను, "బోధకుడా! నీవు సత్యవంతుడవైయుండి, దేవుని మార్గమును సత్యముగా బోధించుచున్నావనియు, నీవు ఎవనిని లక్ష్యపెట్టవనియు, మోమాటము లేనివాడవనియు

ఎరుగుదుము.'' అని చెప్పినప్పుడు వారు యేసును యుక్తమైన రీతిలోనే గుర్తించారు (మత్తయి 22:16). క్రైస్తవ బోధకులమైన మనము మన పాఠాలకు అవసరమైన సందేశాన్ని యేసు ద్వారానే పొందాలి ''మీరైతే బోధకులని పిలువబడవద్దు, ఒక్కడే మీ బోధకుడు, మీరందరూ సహోదరులు'' అని ఆయన చెప్పినట్లుగానే ఆయన మనకు బోధకుడు కావాలి (మత్తయి 23:8).

ఉపమానములను చెప్పి దేవుని రాజ్యాన్ని గూర్చిన లోతైన భావాలను సులభతరం చేయగల సామర్థ్యాన్నిబట్టి తాను బోధకుడుగా గుర్తింపబడవలసి ఉందని యేసు నిరూపించారు. అయితే, ''ఒక్కడే మీ బోధకుడు'' అని ఆయన చెప్పడానికి ఆయనకే హక్కు లేక అధికారం ఉంది. ఎందుకంటే, ఆయనే సత్యము. ''ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రహింపబడెను కృపయు సత్యమును యేసుక్రీస్తుద్వారా కలిగెను'' అని అపొస్తలుడైన యోహాను చెప్పాడు (యోహాను 1:17). తానే సత్యమని యేసు తనను తాను బయలుపరచు కొంటున్నారు. జీవితానికి సంబంధించిన ప్రశ్నలన్నింటినీ మనం ఆయన దగ్గరికి తీసుకొనిపోగలం. అయితే, మనం యుక్తమైన ప్రశ్నలనే అడగాలి. మానవ బాధలను గూర్చి గౌతముడు ఆలోచించాడు. శ్రమలు అసలు విషయంగాదనీ, ''శ్రమలద్వారా శిక్షణ'' అనేదే ముఖ్యమనీ, యేసును మనం అడుగ వలసిన సంగతి ఇదేననీ యేసు అతనికి చెప్పియుండెడివారు (రోమా 5:3-5). కుమారత్వం అనే దేవుని కార్యక్రమం శిక్షణ అనేదాన్ని ఆదేశిస్తుంది. సాధారణంగా, శిక్షణ ప్రభావితం చేయబడటానికి ముందే మనం శ్రమలు అనుభవించవలసినవారమై ఉన్నాము. సంక్లిష్టమైన, సందేహాస్పదమైన ప్రశ్నలకు సమాధానములు అన్వేషిస్తున్న మనం మన ధ్యాన సమయాలలో మన ప్రశ్నలను సరిగా రూపొందించుకోవాలి. ఈ క్రింద కీర్తనను ఆలోచించండి.

> *అయినను దీనిని తెలిసికొనవలెనని ఆలోచించినప్పుడు నేను దేవుని పరిశుద్ధ స్థలము లోనికి పోయి వారి అంతమును గూర్చి ధ్యానించువరకు ఆ సంగతి నాకు అయాస కరముగా ఉండెను.*
>
> *కీర్తనలు 73:16,17*

మనలను గూర్చి సరియైన ప్రశ్నలను అడగ సమర్థులం కావటానికి మనం మన జీవితాలను గూర్చి తప్పక ధ్యానించాలి. ఆ మీదట యేసును అడగాలి. ప్రాముఖ్య మైన అంశాలతో మనం వ్యవహరించునప్పుడు ప్రార్థన మరియు ఉపవాసం అనేవి అవసరం కావచ్చు (లూకా 5:35; అపొ. కార్య. 13:2,3). ధ్యానం ద్వారా మనం సమాధానాలను వెదుకుటలేదని జ్ఞాపకముంచుకుందాం అయితే, అవసరాన్ని బట్టి యుక్తమైన ప్రశ్నలను రూపొందించుకోవటానికే ప్రయత్నం చేస్తాము. యేసే మనకు సరియైన సమాధానాలు అనుగ్రహిస్తారు. అలా జరిగినప్పుడు యేసు మనకు **సత్యం** అవుతారు, ''లోకానికి వెలుగు'' అవుతారు (యోహాను 8:12).

మనకు **మార్గం** కూడా యేసే. మరియు సత్యం యొక్క శక్తివంతమైన ప్రభావం మన మీద పనిచేయాలంటే ఈ వాస్తవాన్ని కూడా మనం అర్థం చేసుకోవాలి. యేసు మనకు ''మార్గం'' అనే భావంలో కనీసం రెండు సంగతులు ఇమిడి వున్నాయి. ప్రశ్నించేవారంతా ప్రశ్న దగ్గం ఉన్నారు. మరో సంగతి సత్యం అనే అంశం. మనం అడిగే ప్రశ్నలకు ఈయబడే సమాధానమే సత్యం అనే అంశం మరియు మనం కావాలనుకొనేది కూడా ఇదే. ఈ రెండు అంశాలకు మధ్య ఉండే మార్గం యేసుక్రీస్తు.

ఒక ప్రశ్నకు సమాధానాన్ని పొందటం మరియు జీవితంలో ఆ జవాబును అనుభ వించటం అనేవాటికి మధ్యగల భేదాన్ని మనం అర్థం చేసుకొన్నాము. ఉదాహరణకు: మనం ఎందుకు సృష్టింపబడితిమో యేసును అడుగవచ్చు. అనేక మంది సహోదరులలో తాను జ్యేష్ఠుడు అయ్యేటట్లు క్రీస్తు సారూప్యంలోకి మార్చబడటానికే మనం సృష్టింప బడ్డామని ఆయన మనకు జవాబిస్తారు (రోమా 8:29). దేవుని కుమారులుగా ఉండ టానికి మనం సృష్టింపబడినామని తెలిసికోవటం ఒక విషయమైతే, దేవుని కుమా రులుగా జీవించటం వేరే విషయమని మనకు తెలుసు. అయితే, దేవుని కుమారులుగ ఉండటం అనేది సత్యం దగ్గరకి మనం కదలాలని ఆదేశిస్తుంది. యేసే **మార్గం** ఆయనే సత్యం మరియు ఆ సత్యాన్ని చేరటానికి ఆయనే మార్గం. మన జీవితంలో అత్యంత ప్రాముఖ్యమైన భాగాన్ని గూర్చి మనం అడిగే ప్రశ్నకు ఆయన మనకు జవాబిస్తారు. కానీ, ముందుగా మనం ఆయనకు సరియైన ప్రశ్న వేయాలి.

మనం వేసే ప్రశ్నలకు జవాబు కావాలని కోరుకుంటాము. మనం వేసే ప్రశ్నకు సంబంధించి **మనం ఎక్కడ ఉన్నామో** తప్పక అర్థం చేసుకోవాలి. వాస్తవానికి మనం నశించిన స్థితిలోనే ఉండి, రక్షింపబడ్డామనుకొంటే మన ప్రస్తుత పరిస్థితి విషయంలో సాధారణంగా యేసుకు అర్థరహితమైన ప్రశ్నలు వేస్తాము. దూరస్థుడైన ఒక పాపి రక్షణను గూర్చి యేసును అడిగితే, ''ఒకడు క్రొత్తగా జన్మించితేనేగాని అతడు దేవుని రాజ్యమును చూడలేడు'' అనేది ఆయన ఇచ్చే స్థిరమైన సమాధానం (యోహాను 3:3). అవిశ్వాసియైన ఒక క్రైస్తవుడు రక్షణను గూర్చి యేసును అడిగితే, ''కాబట్టి యీ నీ చెడుతనము మానుకొని మారుమనస్సునొంది ప్రభువును వేడుకొనుము ఒకవేళ నీ హృదయాలోచన క్షమింపబడవచ్చును'' అని ఆయన సమాధానమిస్తారు (అపొ. కార్య. 8:22). విశ్వాసియైన ఒక క్రైస్తవుడు రక్షణనుగూర్చి యేసు దగ్గర విచారణ చేస్తే, ''పరిశుద్ధపరచబడు ప్రక్రియ'' ద్వారానే రక్షణ సాధ్యమౌతుందని ఆయన జవాబిస్తారు (2 థెస్స. 2:13). మనకు క్రీస్తు అనుగ్రహించిన సమాధానం ఆలోచించిన తరువాత, ఆ సమాధానాన్ని చేరటానికి ఆయనే మనకు మార్గం అవుతారు.

**జీవము** కూడా యేసే. సత్యము మరియు మార్గము అనే భావాలను మనం ఇంతకుముందే చర్చించినాము. ఈ భావాలతో యేసే జీవము అనే భావం కలిగివున్న సంబంధాన్ని ఇపుడు మనం ఆలోచించుదాము. ''క్రీస్తునందలి'' వాతావరణంపై సత్యం యొక్క ప్రభావాన్ని తెలిసికోవడం

మన పాఠ్యోద్దేశమని జ్ఞాపకం చేసుకొందాం. దేవుని సత్యము లేక క్రీస్తు సత్యము సందర్భానుసారంగా ఈ క్రింది లేఖనాలలో ఎలా వివరించబడిందో మనం ఆలోచించుదాం. క్రీస్తు యొక్క సత్యము నాయందు ఉన్నది అని పౌలు పలికాడు (2 కొరింథీ. 11:10). "యేసునందు సత్యము ఉన్నది" అనీ, క్రీస్తును మనం నేర్చుకోగలం అని కూడా అతడు చెప్పాడు (ఎఫెసీ. 4:20,21). "మనుష్యులందరు సత్యమును గూర్చిన అనుభవజ్ఞానము కలిగియుండవలెను" అని అతడు తిమోతికి వ్రాసాడు (1 తిమోతి. 2:4). క్రైస్తవులు "సత్యమునందు స్థిరపరచబడి యున్నారు" అని పేతురు చెప్పాడు (2 పేతురు 1:12). క్రైస్తవులు సత్యమును అను సరించుచున్నారు ఆ సత్యం మనలో ఉండాలి అని యోహాను పలికినాడు (1 యోహాను 1:8; 2:4-6). మనం అర్థం చేసుకోవాలని ఆశించే ఆలోచన ఏదంటే, మనం పొందిన సత్యము మనమే అవ్వగలము. నిత్య జీవము అనే మాటలోని జీవాన్ని క్రైస్తవులు కలిగి ఉండే మార్గం ఇదే.

"నేనే జీవము" అని యేసు తనను గూర్చి తాను ప్రకటించుకొనిన వాస్తవానికి ఈ పై ఆలోచనను మనమిపుడు అన్వయించుదాం. యేసే మార్గము మరియు సత్యము అనే ఈ రెండు ప్రకటనలతో ఈ ఆలోచన ఎట్లు సంబంధించి ఉన్నదో కూడా మనం చూడబోతున్నాము. యేసు సత్యమై ఉన్నందున, దూరస్థుడైన ఒక పాపి తన కోసం సృష్టికర్త మనస్సులో ఏముందో తెలిసికోటానికి ఆయనను అడుగగలడు. దేవుని కుమారునిగా క్రీస్తునందు దత్తత చేయబడుటకు అతడు సృష్టింపబడెనని యేసు అతనికి సమాధానమిస్తారు (ఎఫెసీ. 1:4-6). ఈ సత్యాన్ని చేరటానికి మార్గం ఆయనేనని కూడా ఆయన అతనికి చెబుతారు (గలతీ. 3:26,27). యేసును మార్గముగాను, సత్యముగాను పాపి అంగీకరించుటకు ఆరంభిస్తే ఈ సత్యం వైపుగా అతడు ప్రయాణం చేస్తాడు. క్రొత్త జన్మ అనే మార్గం ద్వారా ప్రయాణం చేస్తాడు. అయితే, యేసు లేకుండా ఆ మార్గంలో ఎవడును ప్రయాణం చేయలేడు. ఒకడు క్రైస్తవుడు కావటానికి యేసే మార్గం అని చూడటానికి ఈ క్రింది లేఖనాలను మనం చదవవచ్చు (యోహాను 1:12,13; కొలొస్స. 2:9-15; 1 పేతురు 1:22,23; రోమా 6:1-11). యేసుతో పాటు ఒకడు ఈ మార్గంలో ప్రయాణిస్తే మరణంలో నుండి జీవంలోనికి దాటిపోతాడు (యోహాను 5:24).

దానిని మరలా చెప్పెదము. జీవితంలో తన ఉద్దేశమును గూర్చిన పాపి ప్రశ్నకు నిజమైన జవాబు ఏమిటంటే అతడు దేవుని కుమారుడు కాగలడు. యేసుతో క్రొత్త జన్మ ప్రక్రియ ద్వారా వెళ్లిన తర్వాత మనకు క్రీస్తునందు జీవము ఉంటుంది. మనం చేరుకున్న తర్వాత మనకు జీవముంటుంది. కాబట్టి, సత్యము మరియు జీవము అనునవి పర్యాయ పదములగును. మనం క్రైస్తవులమైనప్పుడు మనం వేసిన ప్రశ్నకు లభించిన జవాబును అక్షరార్థంగా ధరించుకుంటాం. ప్రశ్న అనే చోటనుండి జవాబు అనే చోటికి కదలిపోతాము. అప్పుడే సత్యమును చేరుకుంటాము. సత్యమే జీవము అయ్యింది. సత్యము మనలను మరణం నుండి విడిపించి, మన మనోనేత్రాలను వెలిగించుట ద్వారా మనకు స్వాతంత్ర్యము ఇచ్చింది (యోహాను 8:32).

ఇప్పుడు దూరస్థుడైన ఒక పాపి లోకంలో నుండి క్రీస్తు రాజ్యంలోనికి బదిలీ అయ్యాడు (కొలొస్స. 1:13,14). అతడు లేక ఆమె పసిబిడ్డయైయుండగా, ఒక క్రొత్త ప్రశ్నకు జవాబు అనేది అవసరము (1 కొరింథీ. 3:1) అది క్రైస్తవ పరిపక్వత గూర్చినదై యుండాలి. "కాబట్టి... క్రీస్తును గూర్చిన మూలోపదేశము మాని సంపూర్ణులమగుటకు సాగిపోదము... దేవుడు సెలవిచ్చిన యెడల మనమాలాగు చేయుదము" అనేది హెబ్రీ గ్రంథకర్త యొక్క హెచ్చరిక (హెబ్రీ. 6:1-3). ఆత్మీయ జీవితంలో పెరుగుచున్న క్రైస్తవుని గూర్చిన సత్యము విషయమై యేసును మనం అడుగగలము. ఆయనను అనుకరించాలని ఆయన మనకు చెబుతారు (ఎఫెసీ. 4:11-15). ఆయనే మార్గము. ఈ మార్గంలో మనం ప్రయాణం చేస్తే ఆయన శీలంలోకి సారూప్యం చెందుతాము ( 1 పేతురు 2:21 ; 1 యోహాను 2:6 ). ఆయనే జీవం (గలతీ. 2:20). గమ్యాన్ని చేరుకోవటం తీర్పు దినాన నిత్యజీవాన్ని స్వతంత్రించుకొనినప్పుడే జరుగుతుంది (మత్తయి 19:29). అప్పుడు మనం సత్యాన్ని ధరించుకొంటాం (1 పేతురు 5:10).

సత్యం వలన మనం వెలిగింపబడినయెడల యేసు మనకు జీవపు వెలుగు అవుతారు. బైబిలు గ్రంథంలో యేసుమాటలు ఉన్నాయి. ఆయన మాటలలో సత్యం కనుగొనబడుతుంది. అంతేగానీ, ధ్యానం మరియు మన సొంతజ్ఞానం అనేవాటివల్ల ఈ సత్యాన్ని కనుగొనలేము. "సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము. నీ వాక్యమే సత్యము" అంటూ, యేసు తన శిష్యులకోసం దేవునికి ప్రార్థించినారు (యోహాను 17:17). పరిశుద్ధాత్ముడు అపొస్తలులను సర్వ సత్యంలోనికి నడిపించినారు (యోహాను 16:33).

సత్యాన్ని గూర్చి సాక్ష్యం ఇవ్వటానికీ, మరియు మనకు రాజు అవ్వటానికి యేసు ఈ లోకానికి వచ్చినారు. **సత్యసంబంధులైన ప్రతిఒక్కరూ ఆయన రాజ్యంలో పౌరులే** (యోహాను 18:37,38). క్రీస్తు పిలాతు ఎదుట నిలిచినప్పుడు, సత్యమనగానేమి? అని సత్యమై ఉన్న వానినే పిలాతు అడగటం, జవాబు పొందకముందే ఆయనను చంపటం పరిహాసాస్పదంగా వుంది. జవాబు వినడానికి పిలాతు సమయాన్ని ఇవ్వ గలిగితే, పిలాతు ప్రశ్నకు సమాధానం చెప్పటం యేసుకు సులభమే.

"ఆయన (దేవుడు) తాను సృష్టించినవాటిలో మనము ప్రథమ ఫలముగా ఉండునట్లు సత్య వాక్యము వలన మనలను తన సంకల్పప్రకారము కనెను" అని యాకోబు పలికినాడు (యాకోబు 1:18). క్రైస్తవులు సత్యము నుండి తొలగిపోవటం సాధ్యమే (యాకోబు 5:19). "సత్యము విషయము తప్పిపోయిన కొందరిని" గూర్చియు, "సత్యమును ఎదిరించినవారిని" గూర్చియు,

మరియు "సత్యమునకు చెవినియ్యక కల్పనాకథల వైపుకు తిరిగిపోయిన వారిని" గూర్చియు పౌలు తిమోతికి చెప్పినాడు (2 తిమోతి 2:17,18; 3:8; 4:3,4). మనం ప్రస్తుతం ఏ స్థితిలో ఉండినా యేసుకు ప్రశ్నవేసి సత్యాన్ని పొందగలమని ఎరగటం గొప్ప, అయితే, సరియైన ప్రశ్న అడగటానికి ముందు మన జీవితాన్ని గూర్చి మనం దీర్ఘంగా ఆలోచనచేయాలి. నిద్ర బోతులు ప్రశ్నలు వేయరు. ఈ క్రింది లేఖనంలో పౌలు చెప్పినది ఇదే. ప్రత్యక్షపరచునది ఏదో అది వెలుగే గదా! అందుచేత -నిద్రించుచున్న నీవు మేల్కొని మృతులలో నుండి లెమ్ము, క్రీస్తు నీ మీద ప్రకాశించునని ఆయన చెప్పుచున్నాడు (ఎఫెసీ. 5:13, 14).

క్రీస్తునందు మేల్కొనిన క్రైస్తవుల కోసం సమస్తం ప్రత్యక్షపరచబడుతుంది. "సమస్తమును ఖండింపబడి వెలుగు చేత ప్రత్యక్షపరచబడును ప్రత్యక్షపరుచునది ఏదో అది వెలుగేగదా!" అని పౌలు చెప్పినాడు (ఎఫెసీ. 5:13). **పరిపూర్ణ వాస్తవికత** ను అర్థం చేసుకోటానికి సత్యం క్రైస్తవులకు సహాయం చేస్తుంది. ఏదైనా ఒక పరిస్థితిని మనం ఎదుర్కొనక పూర్వం ఏది మంచో, ఏది చెడో ఎరిగి ఉంటే మనం ఒక మంచి నిర్ణయాని తీసుకోగలుగుతాం మంచినే ఎన్నుకోగలం (రోమా 12:9,21; 16:9). మన యొక్క మానసికశక్తులలో ఒక భాగంగా మంచిచెడ్డల జ్ఞానాన్ని మనం కలిగియున్నందున పరిపూర్ణ వాస్తవికతను ఎరిగి ఉండటం చాలా ముఖ్యం. ఎందుకంటే మనము ఆదాము నుండి వచ్చాము (ఆది. 3:22; 1 కొరింథీ. 15:48). యేసు ఎల్లవేళల మంచినే ఎన్నుకొనినారు. ఎందుకంటే, ప్రతీ పరిస్థితికీ సంబంధించిన సత్యాన్ని ఆయన ఎరుగును. జీవితమును గూర్చిన సత్యం తన కన్నుల ముందే (ఉండేటట్లుగా ఆయన ప్రార్థనలు, ధ్యానం ఎక్కువగా చేసేవారు (లూకా 6:12).

సత్యానికి ప్రత్యామ్నాయం అసత్యం. అసత్యాన్నిగూర్చి కూడా ఆలోచనచేస్తే, "క్రీస్తునందున్న" సత్యం అనే ఆశీర్వాదం యొక్క విలువను మరింత ఎక్కువగా గ్రహించుకోగలుగుతాము. లోకం అంధకారంలో వుంది. గ్రుడ్డివారైన తమ నాయకుల వలన అంధకారక్రియలలో లోకస్థులు నడిపింపబడుచున్నారు. "పరలోకమందున్న నా తండ్రి నాటని ప్రతి మొక్కయు పెల్లగింపబడును. వారి జోలికిపోకుడి వారుగ్రుడ్డి వారైయుండి గ్రుడ్డివారికి త్రోవ చూపువారు. గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి త్రోవ చూపిన యెడల వారిద్దరు గుంటలో పడుదురుగదా!" అని యేసు యూదానాయకులనుగూర్చి చెప్పెను (మత్తయి 15:13,14).

బౌద్ధుల ఉపదేశాలలో జీవితాన్ని గూర్చి ప్రతికూలమైన సమాధానాలు అగు పిస్తాయి. వీటిని మనం ఆలోచించిన యెడల, క్రైస్తవుని యొక్క మానసిక వాతావ రణంపై సత్యంయొక్క ప్రభావాన్ని స్పష్టంగా చూడగలం. ఆత్మీయ నిర్యాణమే జీవిత పరమావదిగా గౌతముడు నిర్ణయం చేసుకొన్నాడు. మానవుని శ్రమలకు జీవిత ముగింపే ఏకైక పరిష్కార మార్గంగా అతడు బోధించాడు. దీనికి వేరుగా, వెలిగింపబడిన క్రైస్తవులు శ్రమలయందు అతిశయిస్తారని అపొస్తలుడైన పౌలు చెప్పాడు (రోమా. 5:3,4). మనం సంపూర్ణులమూ, అనూనాంగులమూ అవ్వటానికిగాను శ్రమలలో పడునప్పుడు అది మహానందంగా ఎంచుకోవాలని యాకోబు చెబుతున్నాడు (యాకోబు 1:2-4). జీవిత వివరణ ఇవ్వటంలో బౌద్ధ క్రైస్తవ్యాలకు ఎంత వ్యత్యాసం! ఒక వ్యక్తి యొక్క జీవితఫలంలోను, జీవనవిధానంలోను ఎంత తేడా వుంది! భేదాన్ని కలిగించింది ఏమిటి? సత్యం!

క్రైస్తవుని వాతావరణానికి సత్యం కలిగించే ముఖ్య సహాయం ఏమిటంటే, మనం మన ప్రశ్నలకు సమాధానం పొందే ఆధారాన్ని మనకు అనుగ్రహించటమే. సక్రమమైన విధానంలో సరియైన ప్రశ్నలు మనం అడిగినయెడల యేసు మనకు సమాధానం ఇస్తారు. లోకంలోని ప్రజలు చేసినట్లు మన జీవితం విషయంలో మనం ప్రయోగాలు చేయవలసిన అవసరంలేదు. "ప్రయత్నించమని యేసు చెబితే, అప్పుడు నీవు ప్రయత్నించవచ్చును. ఎందుకంటే, యేసే మార్గం, సత్యం, జీవం. కాబట్టి ఆయన చెప్పినట్లు చేస్తాము.

## చర్చ కోసం ప్రశ్నలు

1. అత్యంత శ్రేష్టుడైన బోధకుడుగా యేసు ఎందుకు అర్హుడు?
2. ఈ పాఠం యొక్క ఉద్దేశాన్ని వివరించండి?
3. యువరాజైన సిద్ధార్థుడు ఎవరు?
4. క్రైస్తవుని మానసిక వాతావరణంపై సత్యం కలిగించే ప్రభావాన్ని బాగుగా అర్థంచేసు కోటానికి సత్యం కోసమైన గౌతముని అన్వేషణ మనకు ఎలా సహాయం చేస్తుంది?
5. ఏ విధంగా గౌతమ బుద్ధుడు సక్రమం కాని ప్రశ్నను అడిగాడు?
6. యేసే సత్యం, మార్గం, జీవం అనేభావన దూరస్థుడైన పాపికి ఎట్లు సంబంధి స్తుంది?
7. ధ్యానం యొక్క విలువ ఏమిటి?
8. సత్యము, జీవము అనువాటికి సంబంధించి, "మార్గము" అనే మాట దేనిని సూచిస్తుంది?
9. క్రైస్తవ ఎదుగుదల విషయంలో, యేసే మార్గం అను భావన ఎట్లు సంబంధాన్ని కలిగి ఉంటుంది?
10. దేవుని యొక్క సత్యం లేదా క్రీస్తు యొక్క సత్యం అను దానిని గూర్చి మనం తెలిసికొన వలసిన భావన ఏది?
11. యేసు మనకు జీవం ఎప్పుడు అవుతారు?
12. పిలాతు యేసును అడిగిన ప్రశ్నలోని విచిత్రం ఏమిటి?

13. సత్యంలో నుండి తొలగిపోయిన క్రైస్తవునికి ఉండే నిరీక్షణ ఏమిటి?
14. మానవ శ్రమలనుగూర్చి క్రైస్తవ, బౌద్ధ దృక్పథములలో వ్యత్యాసం ఏమిటి?
15. సత్యాన్ని పొందగలుగుటకు ముందే మనం దేనిని రూపొందించుకోవాలి?